నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం 29 జనవరి 2024 పేజీలు 8
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్

## రాజకీయాల నుంచి
# వైదొలుగుతున్నా..

రా[illegible]ల నుంచి వైదొలుగుతున్నట్లు [illegible]ల్లా జయదేవ్ ప్రకటించారు. ఆదివారం గుంటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. బిజినెస్, రాజకీయాల్లో నీతివంతమైన రాజకీయాలు చేసి రాణించవచ్చన్న ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చా.. కానీ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. అందువల్ల కొంతకాలం రాజకీయాలకు విరామం ఇవ్వాలని నిర్ణయించుకున్నాను.. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయటం లేదు... కానీ తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతాను.. అంటూ జయదేవ్ వ్యాఖ్యానించారు..... అన్ని రకాలుగా ఆలోచించి 2024 ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నా... అందుకే వైదొలుగుతున్నానని చెప్పారు.

2





- 2024 పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయను
- తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతా
- రాజకీయం, వ్యాపారం ఒకేసారి చేయటం అసాధ్యమని పిస్తోంది
- ప్రజాసేవ చేద్దామని రాజకీయాల్లోకి వచ్చా : గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ సంచలన ప్రకటన

## అక్రమ సంపాదన నాకు చేతకాలేదు అందుకే...
# నేను దద్దమ్మని..





- ప్రజా సొమ్ము నేను దోచుకోలేదు
- అదే నా ధైర్యం..
- టీడీపీ మాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్** : జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను మాట్లాడుతూ టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ను దద్దమ్మ అని దూషించడంపై తాతయ్య స్పందించారు. ప్రజల సొమ్మును దోచుకునే విషయంలో తాను దద్దమ్మనేనని, తనకు సామినేని ఉదయభానులా దోచుకోవడం తెలియదని, అందుకే భాను ఉద్దేశంలో తనను దద్దమ్మని అన్నారన్నారు. అక్రమస్తులు కూడా బెట్టుకోవడంలో భానుదే పూర్తి విజయమన్నారు. జగ్గయ్యపేటలో రైతుబజారులు, మద్యం, ఇసుక, బుసక, గుట్కా అమ్ముకోవడం వంటి తప్పుడు పనులు వైసీపీ ఎమ్మెల్యే భానుకు వచ్చిన తీరు తనకు చేతకాదనే విషయం నియోజకవర్గ ప్రజలతో పాటు భానుకు కూడా బాగానే తెలుసన్నారు. ఒక ఎమ్మెల్యే అయి ఉండి చట్టానికి వ్యతిరేకమైన అన్ని వ్యాపారాల్లో అత్యధికంగా భాగాన్ని తీసుకోగలగడం భానుకే సాధ్యమన్నారు.

మిగతా 2లో

## జిల్లా అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాం

ఎంపీలు కనకమేడల రవీంద్రకుమార్, కేశినేని శ్రీనివాస్ (నాని)

వివరాలు 2 లో









## సకల జనుల సంక్షేమం
# జగనన్న ధ్యేయం

- అక్షరం పొల్లుపోకుండా హామీలన్నీ నెరవేర్చాం
- మహిళా సంక్షేమానికి పెద్దపీట
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి విడదల రజిని

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** : సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు నగరం 44వ డివిజన్ అమరావతి రోడ్డు సంత్రం సెంటర్ నుంచి ఆదివారం మనతో మన రజినమ్మ డివిజన్ పర్యటన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం ఆద్యంతం ఉత్సవ వాతావరణం నడుమ కొనసాగింది. డీజే మోతలు, బాణసంచా పేలుళ్లు, తీన్‌మార్ చప్పుళ్లతో డివిజన్ మొత్తం హోరెత్తింది. పూల వర్షం కురిసింది. కార్యక్రమం ఆద్యంతం ప్రజల నుంచి అద్భుత స్పందన లభించింది. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి... ఈ రెండింటి మధ్య సమతుల్యత సాధించడం అనే అంశానికి సమాధానం అన్నట్లుగా తమ ప్రభుత్వ పాలన

మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

అక్రమ సంపాదన నాకు చేతకాలేదు అందుకే...

# నేను దద్దమ్మని..



**నిజనిజాలు ప్రజలకు తెలుసు**

నియోజకవర్గంలో జరుగుతున్న ప్రతి పనిని ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటారనే విషయం భాను గుర్తుంచుకుంటే మంచిదన్నారు. భాను ఇష్టానుసారంగా నోటికి వచ్చినట్లు ప్రగల్భాలు పలికితే నష్టం తనకేనని భాను గుర్తించాలని శ్రీరాం తాతయ్య హితవు పలికారు.

**అభివృద్ధి చేసుంటే ఫస్ట్ లిస్టులోనే మీ పేరుండేది**

నిజంగా మీరు అభివృద్ధి చేసుంటే మీ పేరు మీ పార్టీ ప్రకటించిన ఫస్ట్ లిస్టులోనే ఉండేదన్నారు. ఇప్పటికీ మీ పేరు ఉందో లేదో అని కార్యకర్తలు తర్జనభర్జన పడుతున్నారనే విషయం భాను గమనించాలన్నారు. మీ పేరుతో ఏ ఒక్క ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకుడిగాని, కార్యకర్త గాని, కోట్లు సంపాదించిన దాఖలాలు నియోజవర్గంలో కనిపించట్లేదన్నారు. అభివృద్ధి అంటే మిమ్మల్ని నమ్ముకున్న కింది స్థాయి నాయకులను సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి పరచటం. ఒక కాపు కమ్మ రెడ్డి తప్ప కింది స్థాయి నాయకులు ఎవరు మీ పేరుతో అభివృద్ధి చెందలేదని, చెందనివ్వలేదన్నారు. మీ మార్కు ఏ విధంగా ఉందో ఒక్కసారి ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు. మీ గెలుపు కోసం శ్రామికులా పనిచేసింది మీ గెలుపు తర్వాత మీరు అభివృద్ధి చేసిన సామాజిక వర్గాలు కాదు అని తెలుసుకోవాలని శ్రీరాం తాతయ్య సూచించారు. సమానులైన వారిపట్ల మీరు వివక్షత, బెదిరింపులు, వేధింపులు, ఆర్థిక, మానసిక ఇబ్బందులకు గురిచేయడం, కక్ష్య సాధింపులు మానుకోవాలని, బలహీనుడు పట్ల మీరు కక్ష సాధిస్తే ఖచ్చితంగా భగవంతులైన ప్రజలు మీకు తగిన గుణపాఠం నేర్పుతారని గుర్తించాలన్నారు.

## సకల జనుల సంక్షేమం
# జగనన్న ధ్యేయం

కొనసాగుతున్నదని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో 86 శాతం సీట్లు, 50 శాతం ఓట్లుతో ప్రజలు జగనన్నను దీవించారని, వచ్చే ఎన్నికల్లో అంతకుమించిన విజయం కట్టబెట్టేందుకు ప్రజలంతా మరోసారి సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. జగనన్న చేపట్టిన పాదయాత్ర అక అసాధారణ, అరుదైన ఘట్టం అని కొనియాడారు. ఎక్కడికక్కడ ప్రజాసమస్యలు ప్రత్యక్షంగా చూస్తూ, జనం మాటలు వింటూ, బాధితులను ఓదార్చే క్రమంలోనే వాళ్లకు ఏం చెయ్యాలో ఒక నిర్ణయానికి రావటమనేది... ఇప్పుడు అమలు చేస్తున్న నవరత్నాలు సహా అనేక పథకాలకు నేపథ్యం అని మంత్రి వివరించారు. ఎన్నికల మానిఫెస్టో రూపకల్పనకు సైతం ఇదే ప్రాతిపదిక అని పేర్కొన్నారు. ప్రజల కష్టం ఎరిగిన నేతగా ఎంతో చిత్తశుద్ధితో మేనిఫోస్టోలో చెప్పిన విషయాలను పొల్లుపోకుండా జగనన్న నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు.

**కీలక రంగాలకు ప్రాధాన్యం**

విద్య, వైద్యం, వ్యవసాయం లాంటి కీలక రంగాలకు పెద్దపీట వేయటం ద్వారా జగనన్న ప్రభుత్వ ప్రాధాన్యం ఏమిటో ప్రజలందరికీ అర్థమైపోయిందని పేర్కొన్నారు. పిల్లలకు తాను ఇచ్చే ఆస్తి చదువేనంటూ అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, గోరుముద్ద, విద్యాకానుక, మనబడి నాడు-నేడు, అంగన్వాడీలు..ఇలా రకరకాల పేర్లతో భిన్న వయోవర్గాలకు ఉండే అవసరాలను దృష్టిలో పెట్టుకొని జగనన్న పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇంగ్లిష్ మీడియం చదువులతో చరిత్ర సృష్టించామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే పిల్లలకు యూనిఫాం, బెల్ట్, షూ, సాక్స్ లాంటివన్నీ అందజేస్తూ ఆ లేత మనుసుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంచుతున్నామని పేర్కొన్నారు. 5 లక్షలలోపు సంవత్సరాదాయం ఉన్నవాళ్లందరికీ ఆరోగ్యశ్రీ వర్తింప జేయడం తమ ప్రభుత్వం తీసుకొన్న గొప్ప నిర్ణయాల్లో ఒకటి అని చెప్పారు. ప్రజలందరికీ ఉచితంగా కోవిడ్ టీకా ఇచ్చి దేశం మొత్తం మన వైపు తిరిగేలా చేశామన్నారు. రైతులకు పెట్టుబడి సాయం అందించటం, రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు, పొలాల్లోనే పంట కొనుగోలు, భూమి రిజిస్ట్రేషన్లు సరళతరం చేయటం, సర్వే కోసం ఒక బృహత్తర కార్యక్రమం చేపట్టటం, ఉచిత పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ లాంటివన్నీ రైతన్నలను తలెత్తుకునేలా చేశాయని వివరించారు. మహిళాసంక్షేమానికీ పెద్దపీట వేసిన ఘనత జగనన్నదే అని తెలిపారు.

**జగనన్నకు అండగా ఉందాం : ఎమ్మెల్సీ ఏసురత్నం**

బడుగు, బలహీనవర్గాల వారి అభ్యున్నతే లక్ష్యంగా జగన్ మోహన్‌రెడ్డి పాలన కొనసాగుతున్నదని ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం తెలిపారు. డీబీటీ, నాన్ డీబీటీ పథకాల ద్వారా నేరుగా ప్రజల ఖాతాల్లోకే నగదు జమ చేస్తున్న గొప్ప ప్రభుత్వం తమదని వివరించారు. కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ వంగల హేమలత, ఆయా డివిజన్ల కార్పొరేటర్ల, అధ్యక్షులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, మండల ఇన్‌చార్జిలు, గృహసారథులు, జేసీఎస్ కన్వీనర్లు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు..

# రాజకీయాలనుంచి వైదొలుగుతున్నా..



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ ఆదివారం గుంటూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా జయదేవ్ తాను రాజకీయాల్లోకి రావడానికి గల కారణాలను, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయడం లేదో అనేక అంశాలను ఆయన వెల్లడించారు. ఈ ప్రకటన చేసేటప్పుడు రాజకీయాలను నుండి తప్పుకుంటున్నందుకు ఆయన మాటల్లో భావోద్వేగం, ఒక దశలో ఆవేదన వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తనను లక్ష్యంగా చేసుకున్న ప్రస్తుత పరిస్థితుల్లో మౌనంగా ఉండలేకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఇలాంటి పరిస్థితి వస్తుందని ఎప్పుడూ ఊహించలేదన్న ఆయన.. తాజా నిర్ణయం తాత్కాలికమేనని చెప్పారు. వనవాసం తర్వాత శ్రీరాముడు, పాండవులు వచ్చినంత బలంగా తిరిగి రాజకీయాల్లోకి వస్తానని వెల్లడించారు. గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలతో ఎదురవుతున్న ఇబ్బందుల్ని చూస్తూ పార్లమెంట్లో మౌనంగా కూర్చోలేను. నా పని పూర్తిగా నిర్వర్తించలేకపోతున్నాననే భావన ఉంది. మళ్లీ పోటీ చేసినా గెలుస్తాను.. కానీ, రాజకీయాల్లో ఉండకూడదని నిర్ణయం తీసుకున్నా. రెండేళ్ల క్రితం మా నాన్న వ్యాపారాల నుంచి రిటైర్ అయ్యారు. ఈ నేపథ్యంలో రెండింటినీ సమన్వయం చేసుకోవడం కష్టమవుతోంది. అందుకే రాజకీయాలను వదిలేస్తున్నా" అని గల్లా జయదేవ్ అన్నారు. ముఠా రాజకీయాల నుంచి దూరంగా ఉన్నట్లు చెప్పిన ఆయన.. స్థానిక నాయకులు, ప్రజలను నమ్ముకొని ముందుకు వెళ్లినట్లు పేర్కొన్నారు. "రాష్ట్ర సమస్యలు, ప్రత్యేక హోదా కోసం పార్లమెంట్‌లో పోరాడా. రాజధానిగా అమరావతికే మద్దతిస్తా. ప్రభుత్వం నుంచి బయటకి వచ్చినప్పుడు అవిశ్వాసం పెట్టారు. ఆ సమయంలో పార్టీ గొంతు నేనే వినిపించా. దీనిని దృష్టిలో ఉంచుకొని వివిధ కేసుల్లో ఈడీ నన్ను రెండు సార్లు పిలిచి విచారించింది. నా వ్యాపారాలన్నీ నిఘా పరిధిలోనే ఉన్నాయి. సీబీఐ, ఈడీ నా ఫోన్‌లు ట్యాప్ చేస్తున్నాయి" అని జయదేవ్ తెలిపారు. ఆ తర్వాత గుంటూరులోని శ్రీ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఆత్మీయ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నేతలు గల్లా జయదేవ్ కలిసి ఆయనతో తమకున్న అనుబంధాన్ని వెల్లడించారు.

**తెదేపా తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి... నారా లోకేష్**

గల్లా జయదేవ్ లాంటి నీతి నిబద్ధత కలిగిన నాయకుడు రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకోవడం పట్ల తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ మాటల్లో కొంత ఆవేదన వ్యక్తం అయింది. ఆదివారం శ్రీ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అమరావతి రైతుల తరఫున పోరాటం చేసి గల్లా జయదేవ్ గుర్తింపు తెచ్చుకున్నారని చెప్పారు. ఒక దశలో దేశ చిత్రపటంలో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని చాటి చెప్పిన ఘనత జయదేవ్ కి దక్కుతుందన్నారు. ఆయన కోసం తెదేపా తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఎంపీ గల్లా జయదేవ్ మాట్లాడుతూ మేం అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ కంపెనీల జోలికి వెళ్లలేదు. రైతుల కోసం పోరాట చేసిన ఎంపీని. మా సంస్థలను ఎలా ఇబ్బంది పెట్టారో చూశామన్నారు. గుంటూరు టికెట్ ఎవరైనా వదులుకుంటారా? కానీ నేను వదులుకున్నా అన్నారు. పార్టీలు మారే అలవాటు తన వంశంలో లేదని చెప్పారు. రాజకీయాలకు తాత్కారికంగా దూరమవుతున్నా.. కానీ రాష్ట్ర అభివృద్ధిలో తన వంతు కృషి ఎప్పుడూ ఉంటుందని చెప్పారు. తనకు రెండుసార్లు గుంటూరు ఎంపీ టికెట్ ఇచ్చి రాజకీయాల్లో ప్రోత్సహించిన మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కి, జాతీయ కార్యదర్శి లోకేష్ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తనను ఆదరించిన గుంటూరు ప్రజలకు,, పార్టీ నాయకులకు, పాత్రికేయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాం

**ఎంపీలు కనకమేడల రవీంద్రకుమార్, కేశినేని శ్రీనివాస్ (నాని)**





**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 28, మేజర్ న్యూస్ :** ఎన్‌టీఆర్ జిల్లా అన్ని విధాలా అభివృద్ధికి అవసరమైన సహాయసహకారాలను అందిస్తామని రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్ర కుమార్, లోక్‌సభ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ. 5 లక్షలతో ఆధునికీకరించిన జిల్లా అర్థ గణాంకాధికారి కార్యాలయం, ఎంపీ కేశినేని శ్రీనివాస్ ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ. 8 లక్షలతో ఏర్పాటుచేసిన ఎంపీల్యాడ్స్ ఫెసిలిటేషన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం ఎంపీలు కనకమేడల రవీంద్ర కుమార్, కేశినేని నానిలు పాల్గొని.. జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, అర్థ గణాంకశాఖ సంచాలకులు బి.గోపాల్ తదితరులతో కలిసి అర్థ గణాంకాధికారి కార్యాలయాన్ని ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్, ఎంపీల్యాడ్స్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఎంపీ కేశినేని శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి కార్యకలాపాలు, ఎంపీల్యాడ్స్‌కు సంబంధించి అర్థ గణాంకాధికారి కార్యాలయం కీలకపాత్ర పోషిస్తోందని.. ఈ కార్యాలయం క్రియాశీలకంగా వ్యవహరిస్తూ నిరాంటంకంగా కార్యకలాపాలు నిర్వర్తించేందుకు వీలుగా జిల్లా అర్థగణాంకాధికారి కార్యాలయ ఆధునికీకరణకు అవసరమైన నిధులు అందించడం జరిగిందన్నారు. కలెక్టరేట్‌లో మరిన్ని అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలు రూపొందించి, అందజేయాలని ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ సూచించారు. ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డిల్లీరావు ప్రజాప్రతినిధులతో మంచి సమన్వయంతో వ్యవహరిస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని.. క్షేత్రస్థాయిలో సమస్యలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని ఆయా సమస్యల పరిష్కారానికి తమదైన శైలిలో కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో దాదాపు 275 గ్రామాలకు మంచినీటి ట్యాంకుల ఏర్పాటుకు కలెక్టర్ చొరవే కారణమన్నారు. అందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో కలెక్టర్ చేసిన విజ్ఞప్తి మేరకు మంచి నీటి ట్యాంకులకు ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పార్టీలు, కులాలు, మతాలు.. ఇలా దేంతో సంబంధం లేకుండా గ్రామాల నుంచి తీర్మానాలు తీసుకొని ట్యాంకులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు సీఎస్ఆర్, ఎంపీల్యాడ్స్ తదితర నిధులతో జిల్లా అభివృద్ధికి కలెక్టర్ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కలెక్టరేట్‌లో ఆధునికీకరించిన అర్థగణాంకాధికారి కార్యాలయం, ఎంపీల్యాడ్స్ ఫెసిలిటేషన్ సెంటర్‌లను ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని ఎంపీ కేశినేని శ్రీనివాస్ అన్నారు.

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ ఎంపీలు కనకమేడల రవీంద్రకుమార్, కేశినేని శ్రీనివాస్‌లు ఎంపీల్యాడ్స్ నిధులతో కలెక్టరేట్‌లో ఆధునికీకరించిన భవనాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని.. ఇందుకు ఎంపీలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఎంపీ కేశినేని శ్రీనివాస్ సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తూ అడిగిన వెంటనే నిధులు మంజూరు చేయడం జరుగుతోందని.. ఆయన కృషికారణంగా ఎ.కొండూరు తదితర ప్రాంతాల ప్రజలకు మంచి నీటి ట్యాంకులను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. రెండు అడ్వాన్స్ అంబులెన్సుల కోసం రూ. 28 లక్షలు మంజూరు చేశారన్నారు. అదే విధంగా 15-20 రోజులుగా కృషిచేసి రూ. 24 కోట్లతో కట్టలేరు బ్రిడ్జ్ నిర్మాణ పనులకు పరిపాలనా అనుమతులు తేవడం జరిగిందని.. త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు కలెక్టర్ డిల్లీరావు వివరించారు. కార్యక్రమంలో సీపీవో వై.శ్రీలత, పంచాయతీరాజ్ ఎస్ఈ ఎ.వెంకటేశ్వరరావు, కలెక్టరేట్ ఏవో ఇంతియాజ్ పాషా, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్, స్టాటిస్టికల్ ఆఫీసర్ డీవీఆర్ ప్రసాద్, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ సీహెచ్ సత్యనారాయణ, ఏడీ ఎం.లలితా దేవి, సీపీవో కార్యాలయ సిబ్బంది కె.సాంబశివరావు, ఎం.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 58వ డివిజన్ టీడీపీ జయహో బీసీ కార్యక్రమం



## మాజీ ఎమ్మెల్యే బోండా ఉమా

**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్:** 58వ డివిజన్ సింగ్ నగర్ బ్రిడ్జ్ పెట్రోల్ బంక్ వడ్డెర కాలనీ వద్ద నుండి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకత్వము పిలుపు మేరకు ఆదివారం జయహో బిసి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోండా ఉమ మాట్లాడుతూ బీసీలకు ఎప్పుడు కూడా అండదండగా నిలిచేది తెలుగుదేశం పార్టీ అని, తెలుగుదేశం పార్టీ జెండా బీసీలకు అండ, ఆనాడు మహానుభావులు స్వర్గీయ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు మొదలుకొని, ఈరోజు నారా చంద్రబాబు, నారా లోకేష్ వరకు కూడా బీసీలను హక్కున చేర్చుకుని, వారి హక్కుల కోసం పోరాటం చేయడమే కాకుండా,వారికి అందాల్సినటువంటి సంక్షేమ పథకాలు అన్ని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున అందజేసిన వివరాలను కూడా ఈ జయహో బీసీ కార్యక్రమం ద్వారా ప్రజలకు, బీసీ లకు వెల్లడించడం జరుగుతుందన్నారు.ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం వచ్చినాక బీసీలను మానసికంగా దెబ్బతీయటానికి వారిపై 26 వేల కేసులు పెట్టడం నిజం కాదా?, 70 వేలకు పైగా బీసీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయలేదు,ఇది నిజం కాదా?, 13 బీసీ భవనాలు, 1180 కమ్యూనిటీ హాళ్లు నిర్మాణాలను నిలిపివేశారని, బీసీ సబ్ ప్లాన్ కోసం టిడిపి హయాంలో 36,4075 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసిందని,కానీ ప్రస్తుత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హయాంలో 76,000 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి, బీసీలకు అన్యాయం చేసారని తెలిపారు.జగన్ రెడ్డి నాడు బీసీ సోదరుల ఓట్లు దండుకోవటానికి అబద్ధపు హామీలను ఇచ్చి, బీసిలంటే బ్యాక్ వర్డ్ క్లాసెస్ కాదు, మాకు బ్యాక్ బోన్ అని ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి, బీసీ సోదరుల నడ్డి విరిచాడని, పేరుకు ఉత్తుత్తి బీసీ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి, నామమాత్రంగా బీసీ సోదరులను చైర్మన్లుగా నియమించాడని పేర్కొన్నారు.వారికీ గాని, కార్పొరేషన్ల ద్వారా బీసీ సోదరులకు గాని ఒక్క రూపాయి కూడా రుణాలు అందించలేదని, సొంత సామాజిక వర్గాలకు చెందిన అగ్రవర్ణాల నాయకులను మాత్రం సలహాదారులుగా నియమించుకొని,లక్షలు, లక్షలు ప్రజా ధనాన్ని దోచి పెడుతున్నారని, బీసీల ద్రోహి జగన్మోహన్ రెడ్డి అనివిమర్శించారు.ఈ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నిత్యం కూలి పనులు చేసుకునేవారు, నిత్యావసర ధరలు పెరిగిపోయి, ఇల్లు గడవక అష్ట, కష్టాలు పడుతున్నారని,నాడు తెలుగుదేశం హయాంలో బీసిల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపట్టటం జరిగిందని, బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు, బీసీ విద్యార్థులకు విదేశీ విద్య, చేతి వృత్తుల వారికీ ఆర్ధిక సహాయం, పనిముట్ల అందచేత, మండల కేంద్రాల్లో బీసీ భవనాలు, బీసీ ఆడబిడ్డలకు వివాహ సమయంలో ఆర్ధిక సహకారం, వంటి పథకాలను ప్రవేశపెట్టి బీసిలకు అండగా నిలిచింది తెలుగుదేశం అని, బీసిలకు సంక్షేమం అందాలంటే చంద్రబాబు తోనే సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో బీసీ సోదరి సోదరులంతా టీడీపీ, జనసేన లకు మద్దతుగా నిలవాలని ఈసందర్భంగా బోండా ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు,సెంట్రల్ నియోజకవర్గ బీసీ సెల్ అద్యక్షులు ఇప్పిలి రామ్మోహన్ రావు, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పిరియ సోమేశ్వరరావు,రాష్ట్ర నాగవంశ సాధికారక కన్వీనర్ ఎరుబోతు రమణారావు,సింగం వెంకన్న,మరక శ్రీను, దివి ఉమామహేశ్వరరావు, బెజవాడ తిరుపతి,దాసరి కనకరావు, భాను సింగ్, కంచి ధనశేకర్, డివిజన్ అద్యక్షులు ఆలా తారకరామారావు, సెంట్రల్ నియోజకవర్గ మహిళ అద్యక్షులు దాసరి ఉదయశ్రీ, లబ్బా వైకుంఠం,సర్వేపల్లి ఆమర్నాధ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జన సమస్యలు తీర్చేందుకే జనసేన





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను తీర్చేందుకే జనసేన ఆవిర్భవించిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచించిన విధంగానే జనసేన పార్టీ నేతలు సమస్యలపై పోరాటాలు చేస్తూ ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుండి అవనిగడ్డలో న్యాయవాది వృత్తిలో ఉన్న రాయపూడి వేణుగోపాలరావు తనదైన శైలిలో సమస్యలపై పోరాటాలు చేస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వెంటే ఉంటూ పార్టీ పిలుపు మేరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉండటంతో రాయపూడి తన మనువరాలు 3 సంవత్సరాల చిన్నారి విదాజ్ఞితో నిరాహార దీక్ష చేపట్టి కొంత వరకు సఫలీకృతులయ్యారు. ఆ నాటి నుండి నియోజకవర్గంలో ఏ గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా జనసేన పార్టీ జెండాతో ప్రత్యక్షమై ప్రజలకు అండగా నిలబడ్డారు. గత 2 సంవత్సరాల క్రితం వి.ఆర్.ఓ గా విధులు నిర్వహిస్తూ అధికార పార్టీ దురాఘతాలకు విసిగిపోయి పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి జనసేన తీర్థం తీసుకుని మండల పార్టీ అధ్యక్షులుగా సమస్యలపై పోరాటాలు చేస్తూ నియోజకవర్గ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి సమస్యలపై పోరాటాలు చేస్తున్నారు. ఈ తరుణంలో ప్రజల సమస్యలతో పాటు నియోజకవర్గంలో ఆర్ధికంగా వెనుక బడిన వారు కార్పోరేట్ స్థాయిలో వైద్యం చేయించుకోలేక ఇబ్బంది పడుతున్న తరుణంలో 2023 డిసెంబర్ నెలలో ఎస్.వి.ఎల్ విద్యా సంస్థలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా గతంలో ఎన్నడూ లేని విధంగా సుమారు 500 మంది రోగులు వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ నెల మొదటి వారంలో అక్షయ డెవలపర్స్ మాదివాడ వెంకట కృష్ణ (క్రిస్టియన్)జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరి మొట్టమొదటి సారిగా అవనిగడ్డ విచ్చేసే తరుణంలో నియోజకవర్గాన్ని ముఖద్వారం అయిన జీలగలగండి నుండి 100 పైగా కారులతో ద్విచక్రవాహనాలతో భారీ ర్యాలీగా వచ్చి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆ రోజు నుండి ప్రజల్లోనికి దూసుకువెళ్తూ ప్రజా సమస్యలతో పాటు మీకు తోడుగా నేను ఉన్నానంటూ అండగా ఉంటూ ఈ నెల 24 వ తేది బుధవారం కోడూరు మండలంలోని 250 మంది యానాది కుటుంబాలకు 30 వేల రూపాయల విలువ గల దుప్పట్లను పంపిణీ చేశారు. ఆదివారం చల్లపల్లిలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించగా గతంలో ఎన్నడూ కనివిని ఎరుగని రీతిలో ఈ వైద్య శిబిరానికి 1600 మంది రోగులు వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు మాదివాడ వెంకట కృష్ణ (క్రిస్టియన్) ఆద్వర్యంలో ఆదివారం చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్ర ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి నియోజకవర్గంలోని 6 మండలాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో మెడ్ స్టార్ హాస్పటర్ మేనేజింగ్ డైరెక్టర్ బి విజయ్ చైతన్య నేతృత్వంలోని నిపుణులైన వైద్యులు శిబిరానికి హాజరై పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గుండె వ్యాధుల నిర్ధారణ పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి అవసరం అయిన వారికి కళ్ళజోళ్లను సైతం సిద్ధం చేశారు. ఉచితంగా ఇ.సి.జి, 2డి ఎకో, కార్డియోగ్రాఫీ, గుండె స్కాన్, బి.పి., షుగర్ వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి, యాంజియోగ్రామ్, స్టంట్ ల అమరిక, బైపాస్ ఆపరేషన్లు చేయడానికి రిఫర్ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా మాదివాడ వెంకట కృష్ణ ప్రత్యేక ఏర్పాటు చేయడంతో పాటు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ విధంగా జనసేన పార్టీ నేతలు మాత్రం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీరుస్తూ మీకు జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించడంతో మాత్రం సఫలీకృతులవుతున్నారు. ఈ విధంగా అన్నీ పార్టీల నేతలు ప్రజల సమస్యలపై పోరాటాలు చేస్తే గ్రామ సీమలు అన్నీ గాంధీజీ కన్న కలలకు సాకారం అవుతాయని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.



## రేపే వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మహాత్మాగాంధీ 70 వ వర్ధంతి సందర్భంగా వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు గాంధీక్షేత్రంలో దివిసీమ లలిత కళా సమితి, గ్రామీణ యువజన వికాస సమితి ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30 వ తేది మంగళవారం గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకుని మహాత్మాగాంధీ జీవిత చరిత్ర వ్యాసరచన, మహాత్మాగాంధీ ఆశించిన స్వచ్ఛ గ్రామం చిత్రలేఖన అంశాలపై పోటీలు గాంధీక్షేత్రంలో ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హత జూనియర్స్‌గా 6 వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులు, సీనియర్స్‌గా ఇంటర్, డిగ్రి విద్యార్థులు పాల్గొని వ్యాసాలు తెలుగులోనే రాయాలన్నారు. పోటీలకు పాల్గొనే వారికి తెల్లకాగితములు, షాట్లు అందించబడతాయని, రంగు పెన్సిల్స్ వగైరా విద్యార్థులే తెచ్చుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 994917719 ను సంప్రదించాలని అనంతరం జరిగే సభలో ముఖ్య అతిధిగా డా॥ మండలి బుద్ధప్రసాద్ పాల్గొని పోటీలోని విజేతలకు ప్రోత్సాహ బహుమతులు అందచేస్తారన్నారు.

## దళిత మహిళపై దాడి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** తన భర్త పక్షవాతం వచ్చి అనారోగ్యంతో ఉండటంతో తనను వేదిస్తున్నాడంటూ బాధిత మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. కోడూరు మండలం, ఉల్లిపాలెం గ్రామానికి చెందిన ఓ దళిత మహిళను పెద్దసింగ్ రాంబాబు అనే వ్యక్తి కొద్ది రోజులుగా కులం పేరుతో దూషిస్తూ కోరిక తీర్చమని వేదిస్తున్నాడని తాను నిరాకరించడంతో తనపై దాడి చేసి అసభ్యకరంగా బూతులు తిడుతున్నాడని శనివారం రాత్రి అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలలో వాపోయింది. శనివారం ఉదయం రాంబాబు కుటుంబ సభ్యులు ఇంటిపైకి వచ్చి అసభ్యంగా తిడుతూ కర్రలతో దాడి చేయడంతో కాలికి గాయం అయ్యిందని, తన భర్త పక్షవాతంతో లేవలేని స్థితిలో ఉన్న వ్యక్తిని కూడా కొట్టారని వాపోయింది. రాంబాబు అతని కుటుంబ సభ్యుల నుండి తమకు రక్షణ కల్పించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరింది. చికిత్స పొందుతున్న బాధితురాలును మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దోవా గోవర్ధన పరామర్శించి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## కలెక్టరేట్లో స్పందన కార్యక్రమం

**విజయవాడ, జనవరి 28, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో సోమవారం ( 29.01.2024) ఉదయం 10: 00 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ యస్.ఢిల్లీ రావు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 9.45 గంటలకు స్పందన కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. డివిజన్, మండల, గ్రామ వార్డు సచివాలయాల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తమ అర్జీలను గ్రామ,వార్డు సచివాలయం, మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించ వచ్చునని కలెక్టర్ డిల్లీ రావు ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రజల ఆరోగ్య సంరక్షణలో స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయం



**గుడివాడ, మేజర్ న్యూస్:** ఉన్ ప్రజల ఆరోగ్య సంరక్షణలో స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమని టీడీపీ గుడివాడ ఇన్చార్జి వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గుడివాడ 8వ వార్డులో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం వెనిగండ్ల రాము ప్రారంభించారు. వాకర్స్ పెద్దలతో కలిసి, శిబిరంలో సెంటినీ హాస్పిటల్ వైద్యులు అందిస్తున్న అత్యాధునిక వైద్య సేవలను రాము పరిశీలించారు. ప్రభుత్వాలు బాధ్యతలు మరిచిన వాకర్స్ క్లబ్ లాంటి సంస్థలు ప్రజలకు చేయూతనివ్వడం శుభపరిణామం అన్నారు. తన ఆలోచన విధాలకు దగ్గరగా ఉన్న వాకర్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. గుడివాడ నియోజకవర్గ ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలు ఎవరు నిర్వహించిన వారికి అన్ని విధాలుగా సహకారం అందిస్తాని రాము హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గౌరవాధ్యక్షులు ఎంఆర్ ప్రసాద్, అధ్యక్షులు ఎం శివరామ ప్రసాద్, కార్యదర్శి కె రామారావు, కోశాధికారి రామకృష్ణ, అర్జా ప్రసాద్, సత్యనారాయణ, యాకూబ్ బాషా, చింతా చంద్రశేఖర్, టిడిపి నాయకులు వడ్డాది నాగరాజు, అరేపల్లి పాండు వాకర్స్ క్లబ్ సభ్యులు, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డికి కౌంట్ డౌన్ మొదలైంది



**నందిగామ, జనవరి 28, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కాకాని నగర్‌లో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదివారం నాడు జగన్ రెడ్డిని ఓడించేందుకు జనం సిద్ధంగా ఉన్నారంటూ తెలిపారు. వారి కార్యాలయంలో ఒక ప్రకటనలో మాట్లాడుతూ వైసీపీ దురాగతాలకు ప్రజాకోర్టులో శిక్షపడే సమయం ఆసన్నమైంది. గత నాలుగునరేళ్లగా ఇలాంటి దౌర్జన్యాలు ఎన్నో చేస్తూ ప్రతిపక్షాలను అణచివేసి నేడు ఎన్నికలకు సిద్ధమవుతున్నాడు. జగన్ రెడ్డి అహంకారానికి, వైఎస్సార్సీపీ అరాచక పాలనకు స్వస్తి పలికేందుకు రైతులు, యువత, ప్రభుత్వ ఉద్యోగులు అంతా సిద్ధమయ్యారు. ఒకవైపు ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని జగన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు చెబుతుంటే, మరోవైపు ప్రజలు కూడా వారిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారు. యుద్ధం మొదలైంది, అందుకె టీడీపీ సిద్ధమైంది. ఈ కురుక్షేత్ర ధర్మ యుద్ధంలో టీడీపీ-జనసేనలు గెలుస్తాయి. ఎన్నికల తర్వాత వైఎస్సార్‌సీపీ జెండా పూర్తిగా కనుమరుగవడం ఖాయం అన్నారు.

## పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్సీ





**నందిగామ, జనవరి 28, మేజర్ న్యూస్:** పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కంచికచర్ల మండలం పేరకలపాడు గ్రామానికి చెందిన సొంగా రాజేష్, బురదగుంట విజయ కృషి, దోమా గోపి, వై.నాగేంద్రబాబు, వై.ప్రేమ్ కుమార్, జి.కోటేష్, పలువురు యువకులు తెలుగుదేశం పార్టీని వీడి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి శాసన మండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ది జరుగుతుందని.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు జగనన్న పాలనతోనే గౌరవం పెరిగిందని.. పేదలు, సామాన్యులంతా జగనన్న పరిపాలననే కోరుకుంటున్నారని తెలిపారు. జగనన్న సహకారంతో నందిగామ నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేసి చూపించామని.. నాలుగున్నరేళ్లలో ఎమ్మెల్యే గా డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అభివృద్ధి ప్రదాతగా ప్రజల మనసుల్లో స్థానం సంపాదించారన్నారు. తెలుగుదేశం పార్టీకి భవిష్యత్తు లేదని తెలిసి.. ఆ పార్టీలో నుండి అందరూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని.. వారికి మనస్ఫూర్తిగా ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫేమస్ బేకరీని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నందిగామ, జనవరి 28, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పెద్ద మసీదు వద్దగల ఎం జీ ప్యాలెస్ గ్రౌండ్ ఫ్లోర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన "ఫేమస్ బేకరీ (కేక్, స్వీ ట్స్)"ను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఆదివారం ప్రారంభించి, నిర్వాహ కులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యార్డ్ చైర్మన్ మహ మ్మద్ మస్తాన్, వైసీపీ నాయ కులు మహమ్మద్ అల్తాఫ్, పెద్ద మసీద్ ముత్త వలి మహమ్మద్ ఖాజా మొహిదీన్,స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పిబ్రవరి 22న అరుణాచలంకు ప్రత్యేక సర్వీసు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఆర్.టి.సి పరిసర ప్రాంత, రేపల్లె, చల్లపల్లి ప్రయాణికులకు, భక్తులకు పిబ్రవరి 22 వ తేది అరుణాచలం గిరి ప్రదక్షణకకు ప్రత్యేక స్పెషల్ సబ్‌ను నడుపుతున్నట్లు ఆర్.టి.సి డిఎం కె హనుమంతురావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 22 వ తేది గురువారం సాయంత్రం 5 గంటలకు అవనిగడ్డ బస్ స్టేషన్ నుండి రేపల్లె, భట్టిప్రోలు, చెరుకుపల్లి, బాపట్ల ప్రాంతాలను కలుపుకుంటూ అరుణాచలం బస్సు వెళుందని, ఈ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కానీపాకం, అర్ధవీడు, సిరిపురం, అరుణాచలంను కలుపుకుంటూ 23 వ తేది పౌర్ణమి రోజు దైవదర్శనం అనంతరం గిరి ప్రదక్షణ చేసుకుని కంచి, విష్ణు కంచి, కామాక్షమ్మ గుడి, బంగారు బల్లి, తిరుతుని, కాళహస్తిల దర్శనం అనంతరం 25 వ తేది ఆదివారం అవనిగడ్డ వచ్చే విధంగా నిర్ణయించడం అయ్యిందని, ఈ సర్వీసుకు రిజర్వేషన్ సౌకర్యం కలదని, రానూపోనూ బస్సు చార్జీ రూ.3 వేలు అని, రిజర్వేషన్ కౌంటర్ వద్దకానీ, ఎటిబి ఏజెంట్ల వద్ద కానీ టిక్కెట్ రిజర్వేషన్ చేయించుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 7382899427 గానీ 9036335079 గానీ సంప్రదించాలన్నారు.

# అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం ఓ అద్భుత కళాఖండం





### ప్రపంచ పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న ప్రాంతం.

### రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎం.విక్టర్ ప్రసాద్

**విజయవాడ, మేజర్ న్యూస్:** దేశ ప్రజలు గర్వించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని, స్మృతి వనాన్ని ఆవిష్కరించారని.. ఇది ప్రపంచ పర్యాటక ప్రాంతంగా విరాజిల్లుతుందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎం.విక్టర్ ప్రసాద్ అన్నారు. ఆదివారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్.. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పాన్ని, స్మృతి వనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రూ. 2000 కోట్ల విలువ చేసే స్థలములో రూ. 400 కోట్లు ఖర్చు చేసి సామాజిక న్యాయ మహా శిల్పాన్ని, స్మృతి వనాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఇందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇదొక అద్భుత కళాఖండం అని రోజూ వేలాదిమంది వివిధ ప్రాంతాల నుంచి తరలి వస్తున్నారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసుకుని మరి ఈ ప్రాంతానికి, ఈ పవిత్ర స్థలానికి ప్రజలు కులాలు, మతాలు వంటి వాటితో సంబంధం లేకుండా వస్తున్నారని వివరించారు.

తాము పుట్టిన ప్రదేశంలో ఇలాంటి మహోన్నత కళాఖండం ఏర్పాటు కావడం దేశ ప్రజలు గర్వించదగ్గ విషయమని విక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. కులం, మతం వంటి వాటితో సంబంధం లేకుండా మనిషిని మనిషిగా చూసే సమాజ నిర్మాణం అవసరమని పేర్కొన్నారు. బౌద్ధ సన్యాసులతో కలిసి ప్రబుద్ధ భారత్ నిర్మాణం క్యాలెండర్లను, పోస్టర్లను ఆవిష్కరించారు. గ్రూప్-2 పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడే పుస్తకాలను అందించారు.

# టీడీపీ- జనసేన పెడన ఉమ్మడి అభ్యర్థి టీడీపీ కా ? జనసేన కా ?

**పెడన, మేజర్ న్యూస్ :** ఎన్నికలు దగ్గర పడుతున్న నేటికీ టిడిపి- జనసేన ఉమ్మడి అభ్యర్థి ఆ పార్టీ ల అధిష్టానాలు నేటికీ ఖరారు చేయకపోవడంతో సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. ఒకపక్క తెలుగుదేశం పార్టీ తరపున నియోజవర్గానికి కాగిత కృష్ణ ప్రసాద్ ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. ఇది ఇలా ఉండగా ఇటీవల తెలుగుదేశం పార్టీ జనసేనతో పొత్తు పెట్టుకుని ఎన్నికలలో బరి లో దిగడానికి రంగం సిద్ధం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ రెండు పార్టీల పొత్తు వల్ల పెడన నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని ప్రకటిస్తారా లేదా జనసేన అభ్యర్థిని బరిలోకి దింపుతారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. దీంతో ఇటు టిడిపి, జనసేన కార్యకర్తలు ఏం చేయాలో పాలుపోని అయోమయ పరిస్థితిలో ఉండిపోతున్నారు. మొన్నటి వరకు అధికార పార్టీ వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి పై ఉత్కంఠ నెలకొన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆ సమస్యను తీర్చి ఉప్పాలకు నియోజకవర్గ ఇన్చార్జిని ప్రకటించడంతో కార్యకర్తల్లో కొత్త జోష్ నెలకొంది. ముఖ్యమంత్రి ఇన్చార్జిని ఉప్పాలకు ప్రకటించగానే ఉప్పల రాంప్రసాద్ తనయుడు ఉప్పల రాము తనదైన శైలిలో నియోజకవర్గంలో దూసుకు పోతున్నాడు. అయితే గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పెడన మున్సిపాలిటీ టిడిపికి కంచుకోటలా ఉండేది. అయితే అప్పుడే నియోజవర్గ ఇన్చార్జి ఉప్పాల రాంప్రసాద్ లో పద్మవ్యూహాలు రచించి ఆ టిడిపి కంచుకోటను బద్దలు కొట్టి వైసీపీ ఖాతాలో మున్సిపాలిటీని చేర్చారు. ఇప్పుడు ఆ నాయకుని తనయుడు రాము అటువంటి పద్మవ్యూహాలు చేయగలుగుతాడా లేదా అనేది చూడాల్సి ఉంది. పెడన నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి జనసేన పార్టీ ఖాతాలోకి వెళుతుంది అని ఆ నోట ఈ నోట పలకడంతో ఆ పార్టీ రాష్ట్ర ఎన్నికల కో కన్వీనర్ దాసరి సత్యనారాయణ బరిలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారు. అయితే జనసేన కు నియోజకవర్గం టికెట్టు కేటాయిస్తే గతంలో ప్రజారాజ్యం పార్టీ తరపున పని చేసి కొణిదల కుటుంబానికి సన్నిహితుడుగా ఉన్న బూరగడ్డ పార్టీ కండువా మరల మార్చుకోవడానికి సిద్ధపడతాడా? లేదా? అనేది వీచి చూడాల్సి వస్తుంది. ఏది ఏమైనా పెడన నియోజకవర్గం ఇటు వైసీపీ అభ్యర్థి విజయం సాధిస్తాడా లేదా ఉమ్మడి పార్టీల అభ్యర్థి విజయం సాధిస్తాడా అనేది వేచి చూడాల్సి ఉంది.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

### ఉచిత మెగా వైద్య శిబిరం 1600 మందికి వైద్య పరీక్షలు, ఉచితంగా మందులు, కళ్ళజోళ్ళు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** అక్షయ డెవలపర్స్ అధినేత, నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మాదివాడ వెంకటకృష్ణ (క్రిస్టియన్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. చల్లపల్లి చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో ఆదివారం ఉదయం ఈ శిబిరాన్ని చల్లపల్లి గ్రామ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి ప్రారంభించారు. విజయవాడ మెడ్ స్టార్ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ నాగేశ్వరరావు, విజయవాడ మిత్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ వైద్యులు కెవి సత్యనారాయణ చల్లపల్లి, మోపిదేవి, ఘంటసాల మండలాల ప్రజలు 1,600 మందికి వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేయనున్నారు. ఈ సందర్భంగా మాదివాడ వెంకట కృష్ణ మాట్లాడుతూ ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు మొదలుకొని అవసరమైన వారికి యాంజియోగ్రాం, స్టంట్, బైపాస్ సర్జరీ వంటి శస్త్రసికిత్సలు వరకు తమ సంస్థ బాధ్యత తీసుకుని ఉందని తెలిపారు. జనసేన పార్టీలో చేరిన తర్వాత ఏదైనా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆలోచించి చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి మండలాల ప్రజలకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. తరువాత అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక మండలాల ప్రజలకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. చల్లపల్లిలో జరిగిన ఈ మెగా వైద్య శిబిరాన్ని పెద్ద ఎత్తున ప్రజల తరలివచ్చి వినియోగించుకోవడం సంతోషకరమన్నారు. సహకరించిన ఆరు మండలాల జనసేన పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. జనసేన పార్టీ నేతలు అందరు కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్, చల్లపల్లి వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, చల్లపల్లి ఉపసర్పంచ్ ముమ్మనేని రాజ్ కుమార్, అవనిగడ్డ, చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి, కోడూరు జనసేన పార్టీ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, చోడగం విమల్ కృష్ణ, కోన రాజశేఖర్, పూషడపు రత్నగోపాల్, మర్రే గంగయ్య, చల్లపల్లి టౌన్ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, బొందలపాటి శివ ప్రసాద్, పసుపులేటి రవికుమార్, కంతేటి చంద్రశేఖర్, అడపా రాంబాబు, బాదర్ల లోకాక్షుడు, సూదాని నందగోపాల్, మెడ్ స్టార్ హాస్పిటల్స్ బృందం, తదితర జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రం మొత్తం మంగళగిరివైపు చూసేలా అభివృద్ధి చేస్తా





టీడీపీలో చేరిన వైసీపీ కుటుంబాలు



## 5ఏళ్లు పట్టించుకోని వైసీపీ ఇప్పుడు పట్టాలపేరుతో హడావిడి

## లోకేష్ సమక్షంలో 500కు పైగా కుటుంబాలు టీడీపీలో చేరిక

**మంగళగిరి మేజర్ న్యూస్:** మంగళగిరిలో ఎక్కడ అధికార వైసీపీ కనపడటం లేదు, 72 రోజుల తర్వాత రాష్ట్రమంతా మంగళగిరి వైపు చూసేలా అభివృద్ధి చేసి చూపిస్తానని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరిలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసల పరంపర కొనసాగుతోంది. యువనేత పిలుపుతో ఊళ్లకు ఊళ్లు వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకుంటున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం వైసీపీకి చెందిన పలువురు ప్రముఖులతోపాటు 500కు పైగా కుటుంబాలు లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికీ పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... 2019లో అతితక్కువ సమయం ఉండటం వల్ల మంగళగిరి ప్రజల సమస్యలు తెలుసుకోలేక పోయానని చెప్పారు. అయితే 2019లో మంగళగిరిలో ఓడిపోయాక నాలో కసి పెరిగింది, ఓడిపోయినా కూడా 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మంగళగిరిలో అమలు చేస్తు న్నాను. గత అయిదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదు. కనీసం ఒక్క ఇల్లు కూడా కట్టించలేదు, ఇన్ని రోజులు పట్టించుకోని వైసీపీ నాయకులు ఇప్పుడు ఇళ్లపట్టాలిస్తామని హడావిడి చేస్తున్నారు. 72రోజుల్లో రాబోయే ఎన్నికల తర్వాత మంగళగిరితోపాటు రాష్ట్రమంతా పసుపుమయం కాబోతోంది. అధికారంలోకి వచ్చాక యావత్ రాష్ట్ర ప్రజానీకం మంగళగిరివైపు చూసేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టమొచ్చినా తాను కంటికి రెప్పలా చూసుకుంటానని లోకేష్ భరోసా ఇచ్చారు.

పార్టీలో చేరిన వారిలో మంగళగిరి రూరల్ మండలం నవులూరు కి చెందిన మాజీ ఎంపిటిసి వైసీపీ నేత షేక్ హసన్ తో పాటు 50 కుటుంబాలు, నవులూరుకి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత రుద్రు శ్రీనివాస రావు తో పాటు 10 కుటుంబాలు, చిర్రావూరు కి చెందిన వైసీపీ నేత మక్కపాటి ఏసు ప్రసాద్ తో పాటు 60 కుటుంబాలు, మంగళగిరి పట్టణం 24వ వార్డు కి చెందిన వైసీపీ నేత ఉజ్జురి నాగేంద్రం తో పాటు 60 కుటుంబాలు, మంగళగిరి రూరల్ ఆత్మకూరుకి చెందిన వైసీపీ నేత తెలు ఫిరోజ్ నానితో పాటు 50 కుటుంబాలు, దుగ్గిరాల మండలం చింతలపూడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు దోల శివగంట బాబు, రాయపూడి కోటేశ్వర రావుతో పాటు 10 కుటుంబాలు, ఉండవల్లి కి చెందిన 30మంది మహిళా వైసీపీ కార్యకర్తలు, తాడేపల్లి టౌన్ కి చెందిన 8 వ వార్డు నుండి వైసీపీ నేతలు అనుమోలు సాంబయ్య, చింతలపూడి కిలేనమ్మ తో పాటు 30 కుటుంబాలు, తాడేపల్లి టౌన్ 22, 23 వ వార్డుల నుండి వైసీపీ నేతలు లాకా తిరుపతయ్య యాదవ్, లాకా కృష్ణ యాదవ్ తో పాటు 70 కుటుంబాలు, మరో 30 ముస్లిం కుటుంబాలు, తాడేపల్లి టౌన్ 10 వ వార్డు కి చెందిన వైసీపీ నేత జెట్టి శివ తో పాటు 30 కుటుంబాలు, తాడేపల్లి టౌన్ 17, 20 వార్డులకు చెందిన వైసీపీ నేత మహ్మద్ సలీం తో పాటు 55 కుటుంబాలు, తాడేపల్లి టౌన్ 3వ వార్డు కి చెందిన వైసీపీ నేత అన్నూరి జార్జ్, వనమా దిలీప్, ఇసుకపల్లి శ్రీను, మేడికొండ సంతోష్, అన్నూరి వివేక్ తో పాటు 30 కుటుంబాలు, తాడేపల్లి టౌన్ 12 వ వార్డుకి చెందిన వైసీపీ నేత రెడ్డి నిర్మల, బాజి తో పాటు 30 కుటుంబాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త నందం అబద్దయ్య, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### దుగ్గిరాల మండలంలోని వైసీపీ నుండి టీడీపీలోకి వలసలు షురూ.

**దుగ్గిరాల,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతి వైపు చూసే విధంగా మంగళగిరి నియోజకవర్గం నారా లోకేష్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసుకుందామనే తపనతో దుగ్గిరాల మండలంలోని వైసీపీ నుండి టీడీపీలోకి వలసలు వేగంగా జరుగుతున్నాయి.జాతీయ ప్రధాన కార్యదర్శి నియోజకవర్గం నుండి నారా లోకేష్ పోటీకి సిద్ధం కావడంతో, నారా లోకేష్ నేతృత్వంలో మంగళగిరి అభివృద్ధి వేగం పుంజుకుంటున్నదనే. ఆశలతో మండలంలోని చింతలపూడి గ్రామమునకు చెందిన మాజీ సర్పంచుల ఆధ్వర్యంలో 10 కుటుంబాలు నేడు నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. నిన్నటికి నిన్న మండలంలోని 10 గ్రామాలలో నీ సీనియర్స్ నాయకులు అభిమానులు సర్పంచులు లోకేష్ సమక్షంలో దేశం పార్టీ కండువా వేసుకోగా ఆదివారం నారా లోకేష్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చింతలపూడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు శివకంఠ బాబు,రాయపూడి కోటేశ్వరరావుతో పాటు పది కుటుంబాలు టీడీపీ లో చేరారు. ఇప్పటికే మండలంలోని సగం గ్రామాలు టీడీపీలోకి వలసలుగా చేరుకోగా నేడో రేపో మాపోనంటూ మరికొన్ని గ్రామాల నుండి పలు కుటుంబాలు టీడీపీలోకి వలసలు అంటున్నారు. రాబోయే మూడు నెలల వ్యవధిలో మంగళగిరి నియోజకవర్గం తో పాటు రాష్ట్రంలో పసుపు రంగు మెండుగా వికసించడం ఖాయమని అంటున్నారు..

### రా !కదలిరా! సభను విజయవంతం చేద్దాం..

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నేడే జరగనున్న రా !కదలిరా! భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని దుగ్గిరాల మండల టీడీపీ పార్టీ పిలుపునిచ్చారు.మండల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని 18 గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరై కదలిరా! సభను విజయవంతం చేయాలన్నారు. జిల్లా చరిత్రలో మైలురాయి లాగా నిలిచిపోయే విధంగా మండలం నుండి అత్యధికంగా హాజరై సభను విజయవంతం చేయాలని మండల టీడీపీ పిలుపునిచ్చింది.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎంపీ గల్లా

## గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ




**గుంటూరు, మేజర్ న్యూస్ :** గడచిన పదేళ్లుగా తెలుగుదేశం పార్టీ ఎంపిగా గుంటూరు పార్లమెంట్ సభ్యులుగా జయదేవ్ గల్లా ప్రత్యేక హోదా,పోలవరం, రాష్ట్ర హక్కుల కోసం పోరాడిన తీరు నేటి యువతకు ఎంతో స్ఫూర్తి దాయకమని జయదేవ్ ప్రత్యక్ష రాజకీయాల నుండి తాత్కాలికంగా నిష్క్రమిస్తూ కృతజ్ఞతాభివందనం పేరుతో గుంటూరు లోని శ్రీ కన్వెన్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసిన నేపథ్యంలో జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో జయదేవ్ గల్లా పార్లమెంట్లో ప్రత్యేక హోదా విభజన హామీల కోసం గళం విప్పిన చిత్రాలు,అమరావతి రాజధాని కోసం రైతుల పోరాటంలో ఎదురుకున్న విచారక సంఘటనలను గుంటూరు పార్లమెంట్ పరిధిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు భారీ సైకత శిల్పంలో పొందుపరిచి గల్లా జయదేవ్ భారీ సైకత శిల్పాన్ని ప్రత్యేకంగా అంతర్జాతీయ సైకత శిల్పి ఆకునూరు బాలాజీ వరప్రసాద్ చే రూపొందించి ప్రదర్శనలో ఉంచారు. గుంటూరు పార్లమెంట్ సభ్యులు జయదేవ్ తో పాటు శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు,గుంటూరు జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్,అర్బన్ టిడిపి అధ్యక్షులు డేగల ప్రభాకర్, గుంటూరు పశ్చిమ టిడిపి ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్ర లతో పాటు టిడిపి నేతలు, అమరావతి రైతులు, సభకు హాజరైన వేలమంది ప్రజలు సందర్శించి హర్షం వ్యక్తం చేసారు.

ఈ సందర్భముగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ ఇన్నాళ్లు ఎంపి గా గుంటూరు పార్లమెంట్ కు అద్వితీయమైన సేవలు అందజేయటం తో పాటు రాజకీయాలలో తనలాంటి శ్రమజీవులను గుర్తించి పార్టీ అధినాయకత్వం సహకారంతో వివిధ అవకాశాలు కల్పించారు. గల్లా లాంటి నిస్వార్థ సేవకుడు రాజకీయ నిష్క్రమణ బాధాకరం.డబ్బుతో జ్ఞాపికగా అటువంటి ఆగర్భ శ్రీమంతుడికి ఏమి ఇవ్వలేను. చిరకాలం మా గుండెల్లో గూడు కట్టుకుంటారు అని తెలియజేస్తూ కల్మషం లేని గుంటూరు గుండె శబ్దం గల్లాకు గుర్తుగా తెలుగుయువత ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అంతర్జాతీయ సైకత శిల్పి ఆకునూరు బాలాజీ వరప్రసాద్‌చే చిరకాలం గుర్తుండిపోయే విధంగా సైకత శిల్పాన్ని ఏర్పాటు చేసి అభిమానాన్ని చాటుకోవటం జరిగిందని తిరిగి గల్లా అతిత్వరలో ప్రజాసేవలో పూర్తి స్థాయిలో సేవలందించేలా ముందుకు రావాలని భగవంతుడిని ప్రార్థిస్తామన్నారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో తెలుగుయువత నేతలు కార్యకర్తలు గల్లా అభిమానులు పాల్గొన్నారు.

### తూనికలు కొలతల శాఖ అధికారుల తనిఖీలు

**పొన్నూరు మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం లో చేపల వ్యాపారుల బరువు కాటా మిషన్లను ఆదివారం తెనాలి డివిజన్ తూనికల కొలతల శాఖ ఇన్స్పెక్టర్ శేష సాయి తనిఖీలు చేపట్టారు. చేపల వ్యాపారం చేసే 8 మంది వ్యాపారులు తూనికల మిషన్లు వ్యత్యాసం ఉండటంతో అపరాధ రుసుం విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనల ప్రకారమే కాటాలలో విక్రయించాలని ఆయన సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



### మానవతా దృక్పథాన్ని చాటుకున్న ఎమ్మెల్యే సుచరిత



**మేడికొండూరు, మేజర్ న్యూస్:** ప్రతిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త మేకతోటి సుచరిత మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఆదివారం ఫిరంగిపురం మండలం తక్కెళ్ళపాడు గ్రామంలోని నూతన గ్రామ సచివాలయాన్ని ప్రారంభించేందుకు బయలుదేరిన మేకతోటి సుచరిత మేడికొండూరు మండలం పేరేచర్ల కూడలి వద్దకు వచ్చేటప్పటికి ఆమె ఎదుట రోడ్డు ప్రమాదం జరిగింది. దీన్ని గమనించిన ఎమ్మెల్యే సుచరిత వెంటనే తన వాహనాన్ని ఆపి ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రుడిని పరామర్శించారు. అనంతరం తన సొంత వాహనంలో హాస్పిటల్ కి తరలించారు. ఎమ్మెల్యే సుచరిత మానవతా దృక్పథాన్ని చూసిన స్థానికులు ఎంతో ఆశ్చర్యంగా చెప్పుకున్నారు. ఇటువంటి మానవతా దృక్పథం కలిగిన శాసన సభ్యురాలు తమ నియోజకవర్గానికి కావాలని కోరుకుంటున్నారు.

## మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండల పరిధి రావిపాటివారిపాలెం గ్రామం కు చెందిన తాడిగిరి మోహనరావు అనే వ్యక్తిని ఆదివారం ప్రతిపాడు పోలీసులు అరెస్ట్ చేశారు. అతను అధిక ధరకు మద్యం విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందినది. ఈ నేపథ్యంలో ఎస్సై సోమేశ్వరరావుకు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి అతని నుండి 4 క్వార్టర్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

## ఆర్యవైశ్య సంఘం సేవా కార్యక్రమాలు విస్తృతపరచండి

**మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల**



**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్ష, కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం ఆదివారంపొన్నూరు పట్టణ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయడంలో ఆర్యవైశ్య సంఘం ముందు వరసలో ఉండటం అభినందనీయమని కొనియాడారు. మరిన్ని సేవా కార్యక్రమాల ద్వారా రానున్న కాలంలో పేద ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో లింగమల్లు మోహన్ కృష్ణ, బాపనపల్లి ప్రభాకర లక్ష్మి ప్రసాద్ రావు, కోటా రవిశంకర్ పాల్గొన్నారు.

## రా కదిలి రా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**పెదకాకాని, మేజర్ న్యూస్ :** పెదకాకాని సెంటర్లో గల మండల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జిల్లా నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ ప్రచార కార్యదర్శి కొమ్మూరి మల్లికార్జున రావు జిల్లాలో గల తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణులను సోమవారం వడ్లమూడి గ్రామమునందు క్వారీ ప్రదేశంలో రా కదిలి రా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మల్లికార్జున రావు మాట్లాడుతూ బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ కి భారతరత్న ఇచ్చినందుకు బిజెపి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నాయి బ్రాహ్మణ అభివృద్ధి చేయడానికి గత తెలుగుదేశం ప్రభుత్వం కుటుంబానికి రెండు లక్షల రూపాయలను కేటాయించి ఆదుకుందని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో నాయి బ్రాహ్మణులకు ఎలాంటి ఉపాధి కల్పించలేదని ఆవేదనే వ్యక్తపరిచారు, రాబోవు ఎన్నికలలో మన నాయి బ్రాహ్మణ సోదరులు తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మున్నంగిశివ శేషగిరి, జిల్లా అధ్యక్షులు నాదెండ్లవెంకటేశ్వర్లు, మండల నాయకుడు కాకాని చిన్ని, తక్కెలపాడు ఎంపీటీసీ సభ్యులు కొమ్మూరి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ పాత్ర నిజంగా చూస్తున్న అనుభూతి కలిగింది



**తెనాలి, మేజర్ న్యూస్:** దిలీప్ రాజా దర్శకత్వంలో రూపొందుతున్న బాబూ జగజ్జీవన్ రామ్ బయోపిక్ " బాబూజీ" భారత దేశ చలన చిత్ర చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోతుందని జగజ్జీవన్ రామ్ కుమార్తె మీరాకుమార్ కుమారుడు డాక్టర్ అన్షుల్ అవిజిత్ అన్నారు.స్థానిక రత్న ఫార్చ్యూన్ కళ్యాణ మంటపంలో ఆదివారం జరిగిన బాబూజీ సినిమా షూటింగ్ కు క్లాప్ ఇచ్చారు. జగజ్జీవన్ రామ్ పాత్రను చూస్తుంటే వాస్తవంగా నిజమైన జగజ్జీవన్ రామ్ ను చూసిన అనుభూతి కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. సమర్థుడైన దర్శకుడు దిలీప్ రాజా కావడంతో ఈ సినిమాను పాన్ ఇండియా సినిమాగా నిలిచిపోతుందని చెప్పారు.దర్శకుడు దిలీప్ రాజా మాట్లాడుతూ మాటలు చెప్పేకన్నా చేతల్లో సినిమా చూపిస్తానన్నారు. హిందీ, తమిళ, కన్నడ,మలయాళీ భాషల్లో కూడా డబ్బింగ్ చేస్తామని చెప్పారు. ఏ జన్మలో చేసుకున్న పుణ్యమో ఈ జన్మలో జగజ్జీవ న్ రామ్ పాత్ర దొరికిందని టైటిల్ రోల్ పోషిస్తున్న మిలటరీ ప్రసాద్ చెప్పారు.షూటింగ్ లో ఉత్తర ప్రదేశ్ నటుడు అమీర్ చౌదరి,దేవిసెట్టి కృష్ణా రావు తదితరులు పాల్గొన్నారు.

# సకల ఆశీర్వాదాలకు వేదికగా మహోత్సవాలు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** సకల జనులకు సకల ఆశీర్వాదాల కు వేదికగా బైబిల్ మిషన్ మహోత్సవాలు నిలుస్తాయని బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్.జే. శామ్యూల్ కిరణ్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట ప్రాంగణంలో దైవజనులు ఫాదర్. ఎం. దేవదాస్ అయ్యగారికి దేవుడు బయలుపరిచిన బైబిల్ మిషన్ 86వ మహోత్సవములు మూడో రోజుకు చేరుకున్నాయి. దేవునిలో విజయం... దేవునితో విజయం... దేవుని కోసం విజయం... మరనాత శబ్దాలతో మహోత్సవాల ప్రాంగణం మార్మోగింది. శారీరక మానసిక బాధలు దూరమని విశ్వసించే లక్షల మంది భక్తజనం ప్రార్థనలు మిన్నంటాయి. ఆదివారం పరిశుద్ధ ఆరాధనకు భక్తులు ధవళ వర్ణ వస్త్రములు ధరించి భక్తులు హాజరు కావడంతో మహోత్సవాల ప్రాంగణం ప్రత్యేకతను సంతరించుకుంది. ముఖ్య సందేశాన్ని కొనసాగించిన రేవరెండ్ శామ్యూల్ కిరణ్ మాట్లాడుతూ..ప్రభుభక్తి బోధనలతో ఆత్మీయ సంతోషం లభిస్తుందన్నారు. క్రమం తప్పకుండా హాజరవుతున్న భక్తులు, ప్రజలు మహదానందమును పొందుతున్నారని చెప్పారు. మహోత్సవములకు హాజరు కావడం ద్వారా ప్రజలు పొందిన మేలులతో దేవుని ఘనపరుస్తున్నారని చెప్పారు. ఆదివారం విశ్రాంతి దినమును దేవుని ఆరాధించటానికి మాత్రమే పాటించాలని, విశ్రాంతి దినం మనోహరమైనదని బోధించారు. దేవునిపై ఆధారపడుట వల్ల ప్రతి ఒక్కరిని ఉన్నత స్థలములపై నిలబెడతారని చెప్పారు. లోకంలో మానవులు పొరపాట్లు లోపాలు చేస్తారని వాటన్నిటి నుండి రక్షించుకునేందుకు రక్షణ కర్త కు ప్రార్థించాలని తెలిపారు. ప్రభువే దేవుడై ఉన్నాడని, ఆయన పరిపూర్ణులు, న్యాయవంతుడై ఉన్నాడని కొనియాడారు. హృదయ శుద్ధితో పరిపూర్ణమైన ప్రార్థన చేయాలని సూచించారు. లోకమంతాటి క్షేమం కోసం ప్రార్థనలు జరిపి శాంతి రాజ్యాన్ని నెలకొలపాలన్నారు.

బైబిల్ మిషన్ ఉపాధ్యక్షులు రెవరెండ్ పి జాన్ దేవదాస్ బోధిస్తూ ప్రపంచానికి ఏసుక్రీస్తు ప్రేమను చాటటానికి బైబిలు మిషన్ ప్రాముఖ్యమైన పాత్రను పోషిస్తుందన్నారు. వాక్యమనే సంపద ద్వారా సుసంపన్నులుగా ఎదగవచ్చన్నారు. ఎదుటివారిని క్షమించి ప్రేమించాలని హితవు పలికారు. అనంతరం హైదరాబాద్ యశోద హాస్పిటల్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ సుంకవల్లి చిన్న బాబు రచించిన లైవ్ ఫర్ లెగసి( వారసత్వం కోసం జీవించండి) పుస్తకాన్ని ఆవిష్కరించారు. కాకాని స్వస్తిశాల సంగీత బృందం ఆలపించిన భక్తి గీతాలు ప్రజలందరినీ పరవశింప చేశాయి. బైబిల్ మిషన్ అధ్యక్షులు రెవరెండ్ శామ్యూల్ కిరణ్, వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ పి జాన్ దేవదాస్, సెక్రటరీ రెవరెండ్ కే ప్రశాంత్ కుమార్, జాయింట్ సెక్రెటరీలు రెవ. సుధాకర్, రెవ జే ఆగమనరావు,రెవ ఎం. రవి ఆశీర్వాదాలు అందజేశారు.



# భానుమతి పుస్తకావిష్కరణ

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక నగరంపాలెం బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి వైశ్య హాస్టల్ ప్రాంగణంలో బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో యద్దనపూడి సులోచనారాణి సాహిత్య వివేచన యం.వి. పాపన్నగుప్త రచించిన భానుమతి పుస్తకావిష్కరణ సభ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ఆకాశవాణి పూర్వ సంచాలకులు డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. సంస్థ చైర్మన్ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి పుస్తకాన్ని ఆవిష్కరించారు. సభలో సాహితీవేత్తలు సరోజిని ప్రేమ్‌చంద్, పిన్నమనేని మృత్యుంజయరావు, మోదుగుల రవికృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## వైభవంగా ఉరుసు మహోత్సవాలు ప్రారంభం

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక జి.టి. రోడ్డు శ్రీ హజరత్ కాలే మస్తాన్‌షా అవులియా 132వ ఉరుసు మహోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారు జామున బాబా వారి సమాధిపై నూతన ఛాందిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి దర్గా ధర్మకర్త రావి రామ్మోహనరావు గంధాన్ని ఊరేగింపు నిర్వహించారు. నవబత్‌ఖానాలు, మేళతాళాలు, కనక తప్పెట్లు, విద్యుత్ దీపకాంతులు, బాణాసంచా వెలుగు నడుమ గంధం మహోత్సవం ఊరేగింపు నగరంలోని ప్రధాన వీధులగుండా సాగింది. భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. భక్తులు బాబా వారి దర్శించి తమ తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. కార్యక్రమాన్ని దుండీశ్వరి, మస్తాన్‌రావులు పర్యవేక్షించారు.

**అలరించిన సినీ సంగీత విభావరి**

స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై మహతీ స్వరసుధ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సినీ సంగీత విభావరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. గాయనీ గాయకులు పత్రి నిర్మల, సిహెచ్. రాజ్యలక్ష్మి, యం.డి. జరీనా, ఉమాదేవి, యన్. లక్ష్మి, డాక్టర్ జె. ముకుందప్రియ, పి. కిరణ్మయి, ప్రద్యుమ్నసత్యోఫ్ఫవి, జి. వీరయ్య, యం.గృహేంద్ర, వి.యస్. పోతరాజు, ఘనశ్యామాచారి, జి. శ్రీనివాసరావు లు తమ గాత్ర ధారణలో అలనాటి చిత్రాలలోని పలు మధురగీతాలను శ్రావ్యంగా ఆలపించారు. కీబోర్డుపై కె. రవిబాబు, తబలాపై యస్. వెంకట్, ప్యాడ్స్‌పై సురేష్‌కుమారులు వాయిద్య సహకారం అందించారు. కార్యక్రమాన్ని మధన్‌మోహన్ పర్యవేక్షించారు.

# గుంటూరులో విలీన గ్రామాల అభివృద్ధికి చర్యలు

## మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** నగరంలోని శివారు ప్రాంతాలు, విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు తెలిపారు. ఆదివారం ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని 40వ డివిజన్ లోని పలకలూరు రోడ్డులోని రత్నగిరి నగర్‌లో 123.50 లక్షల రూపాయలతో సి.సి రోడ్లు, సి.సి డ్రైన్స్ నిర్మించుటకు స్థానిక ప్రజలతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని 40వ డివిజన్ లోని పలకలూరు రోడ్డులోని రత్నగిరి నగర్‌లో సి.సి రోడ్లు, సి.సి డ్రైన్లు నిర్మించుటకు శంకుస్థాపన చేశామని, ఈ రహదారి వేయుట వలన స్థానిక ప్రజలకే కాక, పల్నాడు వేయుట వలన పల్నాడు జిల్లా వెళ్ళుటకు ఎంతో అనువుగా ఉంటుందని తెలియచేశారు. ప్రస్తుతం సదరు ప్రాంతంలో రోడ్డు మార్జిన్ల వద్ద ఆక్రమణలను తొలగించి, రోడ్డు విస్తరించుట జరిగిందన్నారు. అలాగే నగరంలో అన్ని వార్డులలో అభివృద్ధి పనులు కుల మత, పార్టీలకతీ తంగా ప్రాధాన్యతా క్రమంలో నిర్వహిస్తున్నామని తెలియచేశారు. గుంటూరు నగరంలో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా నగరంలోని ప్రధాన రహదారుల విస్తరణ పనులు నిర్వహిస్తున్నామని తెలియచేశారు. ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలోని పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, అంతేకాక నగరాభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలియచేశారు. గుంటూరు నగరాభివృద్ధికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజా ప్రతినిధుల అభిప్రాయాల మేరకు అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్, స్థానిక కార్పొరేటర్ ఏరువ సాంబిరెడ్డి, స్థానిక నాయకులు పిల్లి నాగేశ్వర రావు, బొందలపాటి వెంకటేశ్వర్లు (ఇంద్ర), ముత్యాల శ్రీనివాసరావు,పూర్ణచంద్ర రావు, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయాల కార్యదర్శులు,స్థానిక వై.సి.పి నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మంగళగిరి ప్రీమియర్ లీగ్-2 విజేత వల్లభనేని వెంకట్రావు యూత్









**ఉత్కంఠ బరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను తిలకించి స్వయంగా బహుమతులు అందజేసిన నారా లోకేష్**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీడీపీ-జనసేన నాయకులు**

**ప్రథమ బహుమతి రూ. 2 లక్షలు, ద్వితీయ బహుమతి రూ. లక్ష, తృతీయ బహుమతి రూ. 50 వేల నగదు ప్రోత్సహకం**

**పాల్గొన్న 100 జట్లకు నారా లోకేష్ సహకారంతో క్రికెట్ కిట్లు అందజేసిన టీడీపీ జనసేన నాయకులు**

**మంగళగిరి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ -2 పోటీలలో తాడేపల్లికి చెందిన వల్లభనేని వెంకట్రావు యూత్ జట్టు విజేతగా నిలిచింది. ఆదివారం ఉదయం జరిగిన మ్యాచ్‌లో డీజే 2023 జట్టు 54 పరుగులతో విజయం సాధించి మూడవ స్థానంలో నిలిచింది. మధ్యాహ్నం వల్లభనేని వెంకట్రావు యూత్ వర్సెస్ అన్‌స్టాపబుల్ మధ్య ఉత్కంఠ బరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో వల్లభనేని వెంకట్రావు యూత్ జట్టు గెలుపొందిందీ. నియోజకవర్గ నాయకులు ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకోగా, జాతీయ గీతాలాపనతో ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇతర ముఖ్య అతిథులతో కలిసి ఉత్కంఠ బరితంగా జరిగిన మ్యాచ్‌ను వీక్షించి అనంతరం బహుమతులు అందజేశారు. వందలాది మంది క్రీడాకారులు, అభిమానులతో నారా లోకేష్ ఫోటోలు దిగారు. నియోజకవర్గ స్థాయిలో 20 రోజులపాటు జరిగిన ఈ పోటీలకు విశాలమైన మైదానంలో విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. ఈ పోటీలలో 1500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఫైనల్ మ్యాచ్ 15 ఓవర్లకు నిర్వహించగా తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన వల్లభనేని వెంకట్రావు యూత్ 10 వికెట్లు కోల్పోయి 91 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అన్‌స్టాపబుల్ క్రికెటర్స్ జట్టు 8 వికెట్లు కోల్పోయి 83 పరుగులు చేసింది. ఎంపీఎల్ ఫైనల్స్ సందర్భంగా నారా లోకేష్ క్రీడా ప్రాంగణం ఆదివారం సందడిగా మారింది. పోటీలను తిలకించేందుకు యువత, క్రీడాభిమానులు, మహిళలు, టీడీపీ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చారు. ఎంపీఎల్ విజేతగా నిలిచిన వల్లభనేని వెంకట్రావు యూత్ జట్టుకు నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, మాలపాటి పుల్లయ్య చౌదరి సహకారంతో రూ.2 లక్షలు ప్రైజ్ మనీ అందించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన అన్‌స్టాపబుల్ క్రికెటర్స్ జట్టుకు సీనియర్ నాయకులు ఇట్టా పెంచలయ్య సహకారంతో రూ.లక్ష, తృతీయ స్థానంలో నిలిచిన డీజే 2023 జట్టుకు యర్రబాలెం టీడీపీ గ్రామ కమిటీ సహకారంతో రూ.50 వేల నగదు బహుమతులు అందించారు. అన్ని మ్యాచ్‌లలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన క్రీడాకారులకు తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో రూ.రెండు వేల నగదు బహుమతి, ట్రోఫీ, క్రీడాకారులందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. అలాగే మ్యాన్ ఆఫ్ ది సిరీస్, బెస్ట్ బ్యాట్స్ మెన్ గా నిలిచిన మూకా సురేష్‌కు రూ 15 వేలు, బెస్ట్ బౌలర్ గా నిలిచిన ఫణింద్రకు రూ 5వేల నగదు బహుమతిని జవ్వాది కిరణ్ చంద్ ఆర్థిక సహకారంతో అందించారు. టోర్నీలో పాల్గొన్న 100 జట్లకు నారా లోకేశ్ సహకారంతో క్రికెట్ కిట్లు, ప్రతి జట్టుకు కాసరనేని కిషోర్ కుమార్, జాలాది రఘురాం సహకారంతో హెల్మెట్‌లను, పోటీల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారునికి టీషర్ట్‌ను టీడీపీ ఎంపవర్మెంట్ సెంటర్ సహకారంతో స్థానిక టీడీపీ జనసేన నాయకులు అందజేశారు. సిక్స్ కొట్టిన ప్రతి క్రీడాకారుడికి నియోజకవర్గ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి తిరువీధుల సతీష్ సహకారంతో రూ వెయ్యి, బుల్లా మహేష్ సహకారంతో రూ 500 నగదు బహుమతి అందజేశారు. పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన పలువురు క్రీడాకారులు ట్రోఫీలు, సర్టిఫికెట్లు బహూకరించారు. ఎంపీఎల్లో ఎంపైర్లుగా సేవలందించిన వారిని, 20 రోజుల పాటు నిరంతరాయంగా క్రికెట్ పోటీలను విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేసిన నియోజకవర్గ తెలుగుయువతను, నియోజకవర్గ నాయకులను నారా లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో రూ 2 లక్షలు, రూ లక్ష, రూ 50 వేల ప్రైజ్‌మనీతో అద్భుతంగా క్రికెట్ పోటీలను నిర్వంచడం అభినందనీయం అన్నారు. నారా లోకేష్ నియోజకవర్గంలోని క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం వాలీబాల్ కిట్స్, క్రికెట్ కిట్స్ అందించడంతో పాటు విశాలవంతమైన క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి క్రీడాకారులను ఆకట్టుకున్నారని అన్నారు. వచ్చే ఎన్నికలలో నారా లోకేష్‌ను గెలిపించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, పొలిట్‌బ్యూరో సభ్యులు వంగలపూడి అనిత, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, మంగళగిరి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పి గన్నవరం నియోజకవర్గ టూమెన్ కమిటీ కన్వీనర్ గంటి హరీష్ మధూర్, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ నాయకులు యం.ఎస్ బేగ్, మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాస్, నియోజకవర్గ టీడీపీ జనసేన నాయకులు, క్రీడాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీజేపీ, వైసీపీలను రానున్న ఎన్నికల్లో ఓడించండి




**నందిగామ, జనవరి 28, మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికల్లో లౌకిక ప్రజాస్వామ్య శక్తులను గెలిపించడానికి కృషి చేయాలని దానికి పార్టీ కార్యకర్తలను సన్నద్ధం చేసి ప్రజలను చైతన్యవంతం చేయాలని ఎన్టీఆర్ జిల్లా సిపిఐ కార్యదర్శి దోనేపూడి శంకర్ పేర్కొన్నారు. సిపిఐ నందిగామ పట్టణ కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. ఎన్టీఆర్ జిల్లా సిపిఐ కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను తీసుకొని పనిచేయడం ద్వారా స్థానిక సమస్యలపై మడమతిప్పని పోరాటం చేయాలన్నారు. వైసీపీ ఎమ్మెల్యేల అవినీతిపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నందిగామ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్ట చామంతి, మండల కార్యదర్శి మన్నే హనుమంతరావు, సిపిఐ సీనియర్ నాయకులు రాంబాబు,వీరయ్య, ఎస్కే మౌలాలి, దార్ల నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు. నందిగామ పట్టణ కమిటీకి నూతన కార్యదర్శిగా ఎస్కే మౌలాలి సహాయ కార్యదర్శి దార్ల నాగేంద్ర కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు వీరయ్యను నందిగామ నియోజకవర్గ ఏఐటియుసి కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది.

## జగన్‌రెడ్డికి కౌండౌన్ ప్రారంభం అయ్యింది

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కౌండౌన్ ప్రారంభం అయ్యిందని, జగన్ రెడ్డి సిద్ధం అని బ్యానర్లు పెట్టుకుని ప్రజల్లోనికి వెళ్తున్నాడు కానీ రాష్ట్ర ప్రజలు జగన్ రెడ్డిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిటబాబు అన్నారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ వైయస్‌ఆర్‌సిపి దురాఘతాలకు ప్రజా కోర్టులో శిక్ష పడే సమయం ఆసన్నమైందని గడిచిన 4 సంవత్సరాల 9 నెలల్లో ప్రజల్లోకి ఏ రోజు అడుగు పెట్టని జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలు వస్తున్నందున నేడు జగన్ రెడ్డి సిద్ధంతో బహిరంగ సభ నిర్వహించి ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమైయ్యాడన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతనిధి కొల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అవినీతి సొమ్ముతో ఎక్కడికక్కడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని, గడిచిన 5 సంవత్సరాల్లో ప్రతిపక్షాలు బ్యానర్ కట్టుకోవాలన్నా, హోర్డింగ్ పెట్టుకోవాలన్నా అధికార పార్టీ అడ్డుకుంటుందని, ఇటువంటి దౌర్జన్యాలు చేస్తూ ప్రతిపక్షాలను అణచివేస్తూ ఎన్నికలకు సిద్ధం అవుతున్నారన్నాడు. వారిని ఓడించేందుకు అదే స్థాయిలో ప్రజలు కూడా సిద్ధమైయ్యారన్నారు. రాష్ట్రాన్ని పూర్తిగా నాశనం చేసిన వై.కా.పా ప్రజలకు అవసరం లేదని యుద్ధం మొదలైంది. అందుకు టీడిపి సిద్ధం అయ్యిందని, ఈ కురుక్షేత్ర యుద్ధంలో టిడిపి, జనసేనలే గెలుస్తాయన్నారు. ప్రజలకు రూ.10లు ఇచ్చి ప్రజల నుండి రూ.100లు దండుకున్న చరిత్ర వైసీపీకే ఉందన్నారు. ఒకప్పుడు 200 రూపాయలు ఉన్న విధ్యుత్ బిల్లులు, నేడు వెయ్యి రూపాయలకు చేరాయని, మధ్యం, నిత్యవసర వస్తువులు, ఆర్.టి.సి ఛార్జీలు పెంచుతూ ప్రజలను అయిన కాడికి అధికార ప్రభుత్వం దోచుకుంటుందన్నారు. వై.కా.పా నాశిరకం మధ్యం కారణంగా 35 లక్షల మందికి పైగా ప్రజలు ఆసుపత్రి పాలవ్వగా సుమారు 30 వేల మంది మరణించారని, రాష్ట్రంలో మధ్యం నిషేదిస్తానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి 25 సంవత్సరాల పాటు మధ్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టి 36 వేల కోట్ల రూపాయలు అప్పు తీసుకున్నారని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఈ వై.కా.పా ని బంగాళాఖాతంలో కలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి .సెల్ నాయకులు, న్యాయవాది కర్రా సుధాకర్, భావిరెడ్డి వెంకటేశ్వరరావు, ఘంటశాల రాజమోహన్‌రావు, యలవర్తి చిన్న, రేపల్లె కృష్ణారావు, కొండవీటి పాండు రంగారావులతో పాటు పలువురు పాల్గొన్నారు.



## ముగ్గురు పేకాట జూదరుల అరెస్టు




**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు పట్టణంలోని ఎలక్ట్రికల్ సబ్- స్టేషన్ వెనుక గల పొలాల్లో పేకాట ఆట ఆడుతున్న ముగ్గురు జూదరులను పొన్నూరు పట్టణ పోలీ సులు పట్టుకొని వారి వద్ద నుండి రూ.10700లు క్యాష్ సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయ డమైనది. పేకాటరాయులను అరెస్ట్ చేయడంలో పొన్నూరు టౌన్ ఎస్సై బి.రామ బ్రహ్మం తో పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నికుల క్షత్రియులనే ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రకటించాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో ఎక్కువగా ఉన్న అగ్నికుల క్షత్రియులను ఎం.ఎల్.ఎ అభ్యర్ధిగా పార్టీలు ప్రకటించాలని అగ్నికులక్షత్రియ యూత్ ఫోర్స్ జాతీయ అధ్యక్షులు నాగిడి సాంబశివరావు అన్నారు. ఆదివారం అవనిగడ్డ మత్స్యకార సామాజిక భవనంలో విలేకరులతో మాట్లాడుతూ తమకు తరతరాలుగా నియోజకవర్గంలో ఎక్కువ శాతం అగ్నికుల క్షత్రియులు ఉన్నప్పటికి ఏ పార్టీ కూడా మమ్మల్ని గుర్తించి రాజకీయ స్థానం కల్పించడం లేదని అన్నారు. నియోజకవర్గంలోని సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, ఆ సమస్యలు నెరవేర్చేందుకు రాజకీయ పార్టీలు అగ్నికుల క్షత్రియులకు స్థానం కల్పించి టిక్కెట్ కేటాయించాలని లేని పక్షంలో అగ్నికులక్షత్రియ యూత్ ఫోర్స్ ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలుపు, ఓటములను శాశిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నికులక్షత్రియ జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ మేడా వెంకట నరసింహారావు, కార్యదర్శి పొనమాల నాగరాజు, అగ్నికులక్షత్రియ, యువత, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉపేక్షించం





**అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే చర్యలు తప్పవు**

**సమాచారం అందిస్తే వెంటనే చర్యలు**

**నేర చరితులపై ప్రత్యేక దృష్టి సారించాం**

**కృష్ణలంక సీఐ ఎ. మురళీకృష్ణ**

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే ఎవరికి ఉపేక్షించేది లేదని కృష్ణలంక ఇన్స్పెక్టర్ ఎ. మురళీకృష్ణ అన్నారు. కృష్ణా నది కరకట్ట దిగువ ప్రాంతాలైన రణదీవెనగర్, పద్మావతి ఘాట్ ప్రాంతాల్లో, టాస్క్ ఫోర్స్ సిబ్బందితో కలిసి ఆదివారం సాయంత్రం ఆయన పోలీస్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామన్నారు. నేర పూరిత చర్యలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నదీ పరీవాహక ప్రాంతంలో నిరంతర గస్తీ నిర్వహిస్తున్నామని, అపరిచిత వ్యక్తులపై నిఘా ఏర్పాటుచేశామని వెల్లడించారు. నేర చరితులపై ప్రత్యేక దృష్టి సారించామని సీఐ మురళీకృష్ణ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని, నేరస్తుల కదలికలపై పోలీసులకు సమాచారమందించాలని ఆయన కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.



# భావిభారత నిర్మాతలు విద్యార్థులే..





**గుంటూరు, మేజర్ న్యూస్ :** భావిభారత నిర్మాతలు విద్యార్థులని, వారిని తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత గురువులతో పాటు తల్లిదండ్రుల మీద కూడా ఉందని బాలకుటీర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ నన్నపనేని మంగాదేవి అన్నారు. శ్రీ వెంకటేశ్వర బాలకుటీర్, చేతన, చౌడవరంలో 'బాలకుటీర్ కుటుంబ కలయిక' ఘనంగా నిర్వహించబడింది. బాలకుటీర్ మూడు శాఖల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఎంత ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో డాక్టర్ నన్నపనేని మంగాదేవి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ సమయాన్ని పిల్లలకు కేటాయించాలని వారి సర్వతో ముఖాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆకాంక్షించారు. బాలకుటీర్ సీఏవో దుర్గారఘురామ్ మాట్లాడుతూ మార్కులే ప్రతి భకు కొలమానం కాదని, వారికి ఇష్టమైన రంగాల్లో వారిని ప్రోత్సహించాలని విన్నవించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు చిత్రలేఖనం, సృజనాత్మక రచన,ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం కుటుంబ సంబరంలో ఆనందంగా సాగింది. ఈ కార్యక్రమంలో చేతన కార్యనిర్వాహకురాలు మరుద్వతి, బాలకుటీర్ సహకార్యదర్శి జయశ్రీ, పద్మజ, ప్రిన్సిపల్స్ యం.డి. నస్రీన్, మల్లికార్జునరావు, వెంకటేశ్వరరావు, లక్ష్మీప్రసన్న, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం అందజేయాలి



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల రైలు పేటలోని టర్మరిక్ అసోసియేషన్ హాల్లో ఆదివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 19న చెన్నకేశవ నగర్ లోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన రైతులకు పూర్తిగా నష్టపరిహారం అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులు వి. కృష్ణయ్య, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి,జిల్లా రైతు సంఘం అధ్యక్షులు జొన్న శివశంకర్ హాజరైనారు.ముందుగా బోసు బొమ్మ సెంటర్ వద్ద రైతులతో నిరసన తెలియజేసి అనంతరం ర్యాలీగా టర్మరిక్ భవనం వద్దకు చేరుకుని సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రైతు నాయకులు పసుపు పంట కోల్పోయిన రైతులకు ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం అందజేయాలన్నారు. పసుపు నిలవలు మీద తీసుకున్న రుణాలు రద్దుచేసి ప్రకృతి విపత్తుల నిధులతో పసుపు రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ నెల 19న కోల్డ్ స్టోరేజ్ లో సంభవించిన ప్రమాదంలో 90 వేల క్వింటా.ల పసుపు నిల్వలు పూర్తిగా దగ్ధమైనాయని అన్నారు. ధ ర వస్తుందని ఆశపడి పసుపు నిల్వలు చేసుకున్న రైతులు ఈ ప్రమాదంలో పూర్తిగా నష్టపోయిన పరిస్థితి నెలకొంద న్నారు. ప్రమాదానికి సంబంధించిన రైతు సంఘాల నాయకులు రైతులతో కలిసి జిల్లా మండల అధికారులకు వినతి పత్రాలు అందించడం జరిగిందన్నారు. ఈ విషయంపై కమిటీ వేస్తామని చెప్పిన ఇంతవరకు కమిటీ ఊసే లేదన్నారు. ప్రస్తుతం పసుపు క్విం టా ధర 11,800. రూపాయలు ధర పలుకుతుందని, నష్టపోయిన రైతుకు ప్రస్తుత ధర ప్రకారం నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అనంతరం 25 మందితో పసుపు రైతుల బాదిత. కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు ఎం శివ సాంబి రెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు శ్రీనివాసరావు, కాజా వెంకటేశ్వరరావు, బాపట్ల జిల్లా నాయకులు వేముల వెంకటరామయ్య, మండల నాయకులు జెట్టి బాలరాజు,భీమవరపు అమ్మిరెడ్డి,యార్లగడ్డ బ్రహ్మేశ్వరరావు, నడకుదురు యోగేశ్వరరావు. యేమినేని స్టాలిన్,కొరిటాల భాస్కర్ రైతులు,తదితరులు పాల్గొన్నారు..



## అనంతవరంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**200 మందికిపైగా వైద్య సేవలు**

**తుళ్లూరు మేజర్ న్యూస్ :** తుళ్లూరు మండలం అనంతవరం గ్రామంలో ఆదివారం ఉచిత కంటి వైద్య సేవలను అందించారు మందడం హాసిని కంటి వైద్య నిపుణులు డాక్టర్ రహీం భాష రోగులకు వైద్య సేవలు అందించారు అనంతవరం గ్రామ పెద్దలు మద్దినేని రామ తులసమ్మ జ్ఞాపకార్థం కుమారులు రమేషు రాంబాబు ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణులు డాక్టర్ రహీం భాష మాట్లాడుతూ మందడం గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య సేవలను అందిస్తున్నామని ఉచితంగా కంటి శుక్లాలు. పొరలు తదితర వైద్య సేవలను ఆరోగ్యశ్రీ ద్వారా అందించనున్నట్లు తెలిపారు. అదే విధంగా 25 ఇన్సూరెన్స్ కంపెనీలకు సంబంధించి వైద్య సేవలకు అనుమతి ఉందని స్థానిక ప్రజానీకం ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన స్థానిక కట్లగుంట పిచ్చయ్య గుమ్మా నాగేశ్వరరావు తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జిల్లాస్థాయి ఉత్తమ అవార్డు గ్రహీత బ్రహ్మానందరావుకు ఘన సన్మానం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** భారత గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజబాబు చేతుల మీదుగా జిల్లా ఎస్పీ జాషువా సమక్షంలో మోపిదేవి మండల పరిషత్ కార్యాలయంలో టైపిస్టుగా పనిచేయుచున్న పూసపాటి బ్రహ్మానందరావు జిల్లాస్థాయి ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం చల్లపల్లిలో విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బ్రహ్మానందరావును దుస్సాలువాలతో.. పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు నడకుదురు లీలా బ్రహ్మేంద్ర, జిల్లా నాయకులు కేసనకుర్తి శరత్ బాబు, అడ్డాడ ప్రసాద్ బాబు, స్థానిక నేతలు శామీరుపేట సాయిబాబు, అడ్డాడ వెంకటేశ్వరరావు, అద్దంకి సత్యనారాయణ, అయ్యంకి నాగ బ్రహ్మాచారి, శామీరుపేట సుబ్బయ్య, నాగరాజు, డోలా శ్రీనివాసరావు తదితర విశ్వ బ్రాహ్మణ సంఘం నేతలు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన జర్నలిస్టులు



**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు మండల తహసీల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ ను శనివారం సాయంత్రం పొన్నూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. శనివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తహసీల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ జిల్లా ఉత్తమ సేవ అవార్డును కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట రాంబాబు ఆధ్వర్యంలో జర్నలిస్టు సభ్యుల ఆత్మీయ సమావేశం సమావేశంలో బొకేలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం పీ డీవో శ్రీనివాసరావు, ఆర్.ఐ.రామకృష్ణ, తహసీల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.